## పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ

# జర్నలిస్టుల రాస్తా రోకో



**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,19**

గూడూరులో జర్నలిస్ట్‌పై దాడి ఘటనపై పోలీసులు నామమాత్రపు కేసుతో సరిపెట్టడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉదయం జర్నలిస్టులు రోడ్డెక్కారు. టవర్ క్లాక్ సెంటర్ వద్ద భారీ సంఖ్యలో జర్నలిస్టులు భైఠాయించి రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించండి %--% మీడియా స్వేచ్ఛను



కాపాడండి,గూడూరులో జర్నలిజం ను రక్షించండి, పోలీసుల నిర్లక్ష్య వైఖరి నశించాలి,దాడి చేసిన ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోండి అంటూ నినాదాలు చేశారు. అందిన వివరాల మేరకు అక్టోబర్ 15వ తేదీ రాత్రి సాదు పేట సెంటర్ వద్ద ఓ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మద్యం మత్తులో విచ్చలవిడిగా తిరుగుతూ త్రిబుల్ రైడింగ్ చేస్తూ అదుపు తప్పి పడిపోవడంతో వారికి సహాయంగా పైకి లేపిన జర్నలిస్టుపై ఆకతాయిలు దాడి చేశారు. ఈ ఘటనపై గూడూరు ఒకటవ పట్టణ పోలీసులు సీరియస్ చర్యలు తీసుకోకపోవడంతో జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జర్నలిస్టు ప్రతినిధులు సీఐ శేఖర్ బాబును కలసి వివరాలు తెలిపినా, ఆయన నిర్లక్ష్యంగా వ్యవ హరించారని, నామ మాత్రపు సెక్షన్లతోనే కేసు నమోదు చేశారని ఆరోపిం చారు. ఈ సందర్భంగా మీడి యా సంఘాల నాయకులు జీ. బాబు మోహన్ దాస్, ఉడతా శరత్ యాదవ్, కలగుంట సుబ్రహ్మణ్యం, ఉసురుపాటి రఘు తదితరులు మాట్లాడుతూ సాక్షాత్తు జర్నలిస్టులు న్యాయం కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి విచారకరం అన్నారు. పోలీసులు ఘటనపై పునర్విచారణ జరిపి మద్యం మత్తులో దాడి చేసిన ఆకతాయిలపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తా రోకో కార్యక్రమంలో చిరువెళ్ల సునీల్ కుమార్, శివకుమార్, ప్రభుదాస్, నానీ, సతీష్, స్వామీదాసు, రసూల్, శ్రీను, సుభాన్, సలీం, ఖాదర్, వినయ్, అనీల్ శశి, ఆత్మకూరు సురేష్, నాగరాజు, కిషోర్, మంగళపూరు శ్రీనివాసులు, నిరంజన్,జనార్ధన్, ఆశిం, సిరాజ్, కృప, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువనేత అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది.

**ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సి ఇంచార్జ్) అక్టోబర్ 19**

తెలుగుదేశం పార్టీ యువనేత మాలేపాటి భానుచందర్ అకాల మరణం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన లేని లోటు దగదర్తి తెలుగుదేశం పార్టీకి లోటని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు.. భాను అకాల మరణం సందర్భంగా కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు. రెండు నిముషాలు పాటు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు వడ్డెర్లు రుణపడి ఉంటారు.

**ఏపీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లెపు మునుస్వామి.**



**వెంకటాచలం, (పెన్ పవర్) అక్టోబర్ 19**

వెంకటాచలం మండలం కసుమూరు గ్రామంలో ఆదివారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మునుస్వామి సారధ్యంలో వడ్డెర్లు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వడ్డెర్లు, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులలో 15 శాతం కేటాయించేలా సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది. వడ్డెర్ల తరఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

## తెలిపిన కలెక్టర్ హిమాన్షు శుక్ల

**తల్లిదండ్రుల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలి**

**పర్యావరణహిత దీపావళి జరుపుకోవాలని సూచన**



**బ్యూరో రిపోర్టర్: పెన్ పవర్– నెల్లూరు అక్టోబర్ 19 :**

జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. పర్యావరణహితం కోసం పెద్దపెద్ద శబ్దాలు, కాలుష్యం వెదజల్లే టపాసులు కాకుండా వెలుగుదివ్వెలు విరజిమ్మే టపాసులు కాల్చాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంధకారంపై వెలుగు సాధించిన పండుగ దీపావళి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఈ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలు, వెలుగుదివ్వెల కాంతులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జేసీ ఆకాంక్షించారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి , పెన్ పవర్ , అక్టోబర్ 19 :**

తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలు, అధికారులు అనధికారులకుమహిళలకు నరక చతుర్దశి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మనిషి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటున్నామని తెలిపారు.వెలుగుల కాంతులతో ఈ పండుగ జరుపుకుంటారని,భవిష్యత్ తరాలకి వారికి హిందూ సాంప్రదాయ మూలాలను మరిచిపోకుండా రేపటి తరాల వారికి తెలియజేయాలని కోరారు.అయితే టపాకాయ లు కాల్చే సమయం లో తగు జాగ్రత్త లు పాటించాలని సూచించారు.



## హైర్ బస్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

**ఘనంగా హైర్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం. నూతన కమిటీ ఎన్నిక.**



**కావలి: పెన్ పవర్ -(ఆర్సి ఇంచార్జ్ ) అక్టోబర్ 19**

కావలి డిపోలో పనిచేస్తున్న హైర్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్లుకు చాలా సమస్యలు ఉన్నాయని తక్కువ జీతాలు ఇచ్చి యాజమాన్యం శ్రమ దోపిడీ చేస్తుందని కనీస వేతనం అమలు చేయడం లేదని తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పనులు చేస్తున్నారని బోనస్, యూనిఫామ్ తో పాటు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని ఇది చాలా అన్యాయమని అన్నారు. అంతేకాకుండా డ్రైవర్లకు యాజమాన్యం ఒత్తిడి కూడా ఉన్నదని పని భద్రత లేదని 10 నుండి 15 సంవత్సరాలగా డ్యూటీ లో పని పనిచేస్తున్నారని డ్రైవర్ల సమస్యల పరిష్కారం కొరకు కార్మికులు ఐక్యంగా పోరాటాలు సాధించాలని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక గౌరవాధ్యక్షులుగా పి. పెంచలయ్య అధ్యక్షులుగా ఎం. రమేష్ ఉపాధ్యక్షులు పి. రాజేష్ కార్యదర్శి జి. హరిప్రసాద్ జాయింట్ కార్యదర్శి కే. శ్రావణ్ కుమార్ ట్రెజరీగా ఎస్కే. ఆజాద్ తో పాటు మొత్తం 11 మంది కమిటీ సభ్యులను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్, విజయ ,మధుసూదన్ రావు, తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## కుల వివక్ష అణచివేతలో ప్రభుత్వం విఫలం

**కె.వి.పి.ఎస్ నాయకుల విమర్శ**



**గూడూరు,పెన్ పవర్,అక్టోబర్ 19:**

దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వాలు కులవ్యవక్షను అణచివేయడంలో విఫలమయ్యాయని కుల వివక్ష పోరాట సంఘం (కె.వి.పి.ఎస్) జిల్లా కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య అన్నారు. తిరుపతి జిల్లా గూడూరు సి.పి.ఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన కె.వి.పి.ఎస్ గూడూరు మండల మొదటి మహాసభకు ఏంబేటి చంద్రయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటయ్య స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా గ్రామీణ ప్రాంతాలలో అంటరానితనం, కుల వ్యవక్ష ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వాలు పక్కదోవ పట్టిస్తున్నాయని, వృద్ధాప్య పెన్షన్లను అన్యాయంగా రద్దు చేస్తున్నారని, వాటిని అందరికీ సమానంగా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తదుపరి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, మున్సిపల్ సంఘం జిల్లా కార్యదర్శి వి. చెంగయ్య, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సి.ఐ.టి.యు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య, గండికోట మధు, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిచేటి మురళి పార్థివ దేహానికి నివాళులర్పించిన తలపా దామోదరం రెడ్డి





**శ్రీ కాళహస్తి, పెన్ పవర్ , అక్టోబర్ 19 :**

కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిచేటి మురళి మరణ వార్త విన్న వెంటనే వారి పార్థివ దేహం వద్దకు చేరుకుని వారికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. నివాళులర్పించిన వారిలో తిరుపతి జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లకూరు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...

**పెళ్లకూరు ఎస్ ఐ కె.నాగరాజు**



**పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 19**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల ప్రజలు, అధికారులు అనధికారులకుమహిళలకు నరక చతుర్దశి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఎస్ ఐ కె. నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మనిషి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటున్నామని తెలిపారు.వెలుగుల కాంతులతో ఈ పండుగ జరుపుకుంటారని,భవిష్యత్ తరాలకి వారికి హిందూ సాంప్రదాయ మూలాలను మరిచిపోకుండా రేపటి తరాల వారికి తెలియజేయాలని కోరారు.అయితే టపాకాయ లు కాల్చే సమయం లో తగు జాగ్రత్త లు పాటించాలని సూచించారు.

## బోగోలుమండల ఎం.పీ.పీ.కి మాతృ యోగం.

**బోగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 19**

బోగోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత తల్లి అయినటువంటి అరవ చిన్నమ్మ ఆదివారం స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోగోలు మండల అధ్యక్షులు మద్దిబోయిన వీర రఘు మరియు పార్టీ నాయకులు ఆమె భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భగవంతుని దయవల్ల ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



